# పెద్దమనిషి

ఈ కథ తమిళనాడుకు చెందిన 'చెట్టియార్'లని పిలువబడే వైశ్యులకు సంబంధించిన కథ. నేటి తిరుచ్చి, రామనాడు జిల్లాలకు చెందిన కొన్ని ప్రాంతాలను 'చెట్టినాడు'గా పిలిచే వారు. ఈ వైశ్యుల కులానికి చెందిన వ్యక్తే తమిళ మహాకావ్యం - 'శిలప్పదిగారం' నాయకుడు కోవలన్. ఈ తెగకు చెందిన వ్యాపారస్థులు బర్మా, మలయా, సింగపూరు, మలేషియాల్లో వ్యాపారం చేసేవారు. ప్రస్తుతం కూడా చేస్తున్నారు. ఇక్కడి వస్తువులను ఎగుమతి చేసి లక్షలు ఆర్జించి, బర్మా కలపను దిగుమతి చేసుకుని కళాత్మక భవనాలను చెట్టియార్లు నిర్మించారు. చెట్టియార్లు శైవులు. వీరికి దైవ భీతి మెండు. గుళ్లు గోపురాలను ఉద్ధరించడంలో వీరు అఖండులు. అనేక విద్యాసంస్థలను వీరు స్థాపించారు. తమిళనాడులోని అణ్ణామలై విశ్వవిద్యాలయం - అణ్ణామలై చెట్టియార్ పేర స్థాపించిన విశ్వవిద్యాలయం. వేదాధ్యయన ప్రచారానికి చెట్టియార్లు పాటుబడ్డారు. దానధర్మాలు విరివిగా చేశారు; చేస్తున్నారు. తమిళనాడు పారిశ్రామిక అభివృద్ధికి ప్రస్తుతం వీరు పాటు పడుతున్నారు.




"నాగేంద్ర హారాయ త్రిలోచనాయ
భస్మాంగ రాగాయ మహేశ్వరాయ
నిత్యాయ శుద్ధాయ దిగంబరాయ
తస్మై నకారాయ నమః శివాయ"

ఘంటానాదం మధ్య శివ పంచాక్షరీ స్తోత్ర పాఠం గంభీరంగా పూజా మందిరం నుండి వినిపిస్తోంది. కంఠంలోని శ్రావ్యత, సిల్కు పొగుల్లా వ్యాపిస్తున్న అగరొత్తుల వాసన అందర్నీ ఆకట్టుకొనేలా ఉన్నాయి.

ప్రతిపాఠం అయిం దనడానికి గుర్తుగా వెండి గంట మోగుతున్న శబ్దం.

స్కూలుకు బయలుదేరుతున్న అళగప్పన్ వంటింటిలోకి తొంగి చూస్తూ "అమ్మా! బయలుదేరుతున్నా" అన్నాడు.

వంటింటిలో ఇనుప బాణలి మధ్యలో వేగుతున్న అపూపం పై నుండి దృష్టి మరల్చని తల్లి శిహప్పి ఆచ్చి, కొడుకు మాటకు జవాబిస్తూ "అదేం నాన్నా ! ఇవాళ పెందరాళే బయలుదేరావు" అంది.

అళగప్పన్ అన్నది శిహప్పి ఆచ్చి మామగారి

ఉత్తర్ ప్రదేశ్ హిందీ సంస్థాన్ [ఉత్తరప్రదేశ్ ప్రభుత్వ సంస్థ] వారి కోరిక మేరకు ఇటీవల 'అథర్స్ గిల్డ్ ఆఫ్ ఇండియా, మద్రాసు ఛాప్టర్' వారు దక్షిణ ప్రాంతాలకు చెందిన సభ్యుల కోసం కథానికల పోటీని ఒకదానిని నిర్వహించారు. తెలుగు, తమిళ, మళయాళ, కన్నడ, హిందీ, ఆంగ్ల భాషల్లోని కథానికల నుండి మూడు కథలను ఎన్నుకొని వరసగా మూడు బహుమతులను ఇచ్చారు. 'శ్రీ అయక్కణ' తమిళ కథకు 1500 రూపాయల మొదటి నగదు బహుమతి లభించగా, శ్రీ భాల్‌చంద్ జయశెట్టి కన్నడ కథానికకు 1000 రూపాయల రెండవ బహుమతి లభించింది. తెలుగు కథానిక రచయిత శ్రీ కెఆర్కే మోహన్‌కు తృతీయ బహుమతి లభించింది. ఇటీవల మద్రాసులో ఏర్పాటయిన ప్రత్యేక సభలో ఉత్తరప్రదేశ్ హిందీ సంస్థాన్ వా రీ బహుమతులను అందజేశారు.

మొదటి బహుమతి పొందిన 'అయక్కణ' కథకు అనువాదమే ఈ 'పెద్దమనిషి' కథ. అనువాదకుడు: డా॥ ఏ.బి.సాయిప్రసాద్

పేరు. చెట్టినాడుకు చెందిన స్త్రీలు తమ మామగారి పేరు ఉచ్చరించరు. ఉచ్చరించకూడదు. అందుకే ప్రేమతో శివప్పి అచ్చి కొడుకును 'నాన్నా' అని పిలుస్తుంది.

"ఈ రోజు స్పెషల్ క్లా సుందమ్మా."

గోడకు తగిలించిన చాపను పరుచుక కూర్చున్నాడు నాన్న ఉరఫ్ అళగప్పన్.

అళగప్పన్ తండ్రి మేయప్పన్ చెట్టికి అప్పూపం [పణ్యారం] చాలా ఇష్టమయిన పిండి వంట. సన్నటి సెగపై భర్తకు నచ్చే విధంగా తయారు చేస్తున్న శివప్పి అచ్చికి కూతురు ఉణ్ణాములై సహాయపడుతోంది. తల్లి సైగను అర్థం చేసుకున్న ఉణ్ణాములై తమ్ముడి పింగాణీ పళ్లెంలో అప్పూపం వడ్డించింది.

ఇంతలో పూజగది నుండి గంటల ధ్వని దీర్ఘంగా వినిపించింది. మేయప్పన్ పూజ పూర్తి అయిం దనడానికి ఆ గంట శబ్దం ఒక గుర్తు.

"అమ్మా ! నాన్న గారితో నా స్కూలు ఫీజు విషయం చెప్పావా? రేపటిలోగా ఫీజు కట్టాలన్నారమ్మా మాస్టరు గారు" - అప్పం సగం తింటూ ఫీజు విషయం ఎత్తాడు అళగప్పన్.

"చూడు, నాన్నా ! తింటున్నప్పుడు ఇలాంటి విషయాలను ఆలోచించకూడదు. ఆలోచించావో తిన్నది వంట పట్టదు. ఆలోచించక, తిని నిశ్చింతగా స్కూలుకి వెళ్లు... తెలిసిందా ! మీ నాన్నతో ఈ విషయం నిన్నే మాట్లాడానుగా ! రేపటిలోగా ఎట్లాగో ఒకట్ల ఇస్తామన్నారు. నీవు అనవసరంగా బుర్ర పాడుచేసుకోకు."

"సరే నమ్మా ! అట్లానే కానీ. నేను స్కూలు కెళుతున్నా ! - వస్తానమ్మా." మాట్లాడుతూనే చేతులు కడుక్కున్న అళగప్పన్ ఉతికిన చొక్కాతో చేతులు తుడుచుకున్నాడు. పుస్తకాల సంచిని చంకకు తగిలించుకుని ఉత్సాహంగా స్కూలువైపు దారి తీశాడు.

"కుర్ర సన్నాసి ! ఇంకా పూర్తిగా మనసు కూడా ఎదగ లేదు పిచ్చినాన్నకు. ఆలోచించాలో, ఆలోచించకూడదో తెలియని వయసు.బొత్తిగా అమాయకుడు. తెలిసీతెలియని వయసు.... ఈ యేడు యస్.యస్.ఎల్.సి కొచ్చాడు. ఫీజు కట్టాలి.. పదిహేను రూపాయలు." తల్లి శివప్పి ఆలోచనల దొంతరలు. ఆ పదిహేను రూపాయలే సర్దలేకపోతున్నాడు మేయప్పన్ చెట్టి. సర్దగలిగి ఉంటే తొన్నగా కొడుకు ఫీజు కట్టేవాడు.

అంతా విధి వైపరీత్యం..

ఈ అళగప్పన్ అయిదు సంవత్సరాల క్రితమే యస్.యస్.యల్.సి.కి వచ్చి ఉంటే.. ఒక్క అళగప్పన్ ఫీజే - కాదు మొత్తం విద్యార్థుల ఫీజు దర్జాగా కట్టి ఉండేవాడు. ఆ రోజులు వేరు. కాని, ఈ రోజు..


"నమః శివాయ" అంటూ శివ ధ్యానం నుండి బయట పడ్డాడు మేయప్పన్ చెట్టి.

కాస్తంత ఎరుపు రంగుతో ఉన్న శరీరం. నుదుట, భుజాలపైన, మెడమీద చిత్రకారుడు గీచిన సమాంతర రేఖల్లా తీర్చి దిద్దిన విభూతిరేఖలు మెడలో, నడుంపై బంగారుతో పొదగిన రుద్రాక్షమాలలు, తెల్లటి ఎనిమిది మూరల గోచి పంచతో ఒకప్పుడు దర్జాగా బతికిన వ్యక్తి మేయప్పన్ చెట్టి. విధి వక్రించినా పాత వాసనలు, దర్పం ఆయన నడకలో, మాటలో, ఆకారంలో కొట్టొచ్చినట్లు కనబడుతూనే ఉన్నాయి. చింత చచ్చినా పులుపు చావదు కదా ! బలిష్ఠంగా ఉన్న గుర్రం కంటే అనారోగ్యంతో బాధపడే ఏనుగే విలు వంటారు. మేయప్పన్ అనారోగ్యంతో బాధపడే ఏనుగు లాంటివాడు. "శివప్పి" మాటలోని 'ప్పి' ఉచ్చారణ పూర్తికాకముందే లోపల్నుంచి "ఇదిగా వస్తున్నా ! వచ్చేస్తున్నా.. ఫలహారానికి రావచ్చు కదా !"

నడవాలో బర్మా చాపను పరచి దానిపై కూర్చొన్నాడు. మేనా చెట్టి [చెట్టినాడు ప్రజలు మేయప్పన్‌ను 'మేనా' అని ముద్దుగా కురచచేసి పలుకుతారు].

ఒకప్పుడు బర్మాలో.. పది సంవత్సరాల ముందు ఈ ఇంటి వారి వ్యాపార పతాక నలుదిక్కులా రెపరెపలాడింది. అప్పుడు పద్దంటే డబ్బు. పట్టిం దంతా బంగారమే. మేయప్పన్ చెట్టి తండ్రి అళగప్పన్ ఇక్కడి వస్తువులను బర్మాలో అమ్మి లక్షలు గడించాడు. బర్మా నుండి కలపను [టేకును] తమిళనాడు తీరానికి ఓడల్లో తెచ్చి కారెక్కుడిలో లంకంత ఇంటిని కట్టిన వారిలో అళగప్పన్ చెట్టి మొదటివాడు. ఈ రోజుకూ ఆ ఇంటి టేకువాకిళ్లను ప్రజలు నోరు తెరుచుకుని చూస్తుంటారు. ఇంటిలోని టేకుస్తంభాలపైని నగిషీ పని చూసినవారు తమ చూపులను మరల్చుకోలేరు. ఇవన్నీ ఒక ఎత్తయితే ఆ ఇంటి నడవా, వంటగది, పెండ్లి వేదిక మరో ఎత్తు. చూచిన వారు ఇది సామాన్యుడు కట్టిన ఇల్లు కాదు - నిజమైన మయసభ అనుకొంటుంటారు. ఆ ఇంటి పనితనం విశ్వామిత్ర సృష్టికి మించిన సృష్టి అని ఆ ఊరి వారి అభిప్రాయం.

ఆ రోజుల్లో అళగప్ప చెట్టి రెండు చేతులా




- తమిళమూలం: అయక్కణ
- తెలుగు అనువాదం: డా. ఏ.బి. సాయిప్రసాద్

సంపాదించాడు. సంపాదించిన దాన్ని చేతికి ఎముక లేకుండా పంచాడు. ఎన్నో దేవాలయాల్ని బర్మాలో కట్టాడు. పాడుపడ్డ దేవాలయాల జీర్ణోద్ధరణ జరిపించి, కుంభాభిషేకాలు కూడా చేయించాడు. ఇదంతా గత వైభవం.

తండ్రీ కొడుకుల వయస్సులో పదిహేను సంవత్సరాల తేడా మాత్రం ఉండేది. చెట్టినాడుకు చెందిన కుటుంబాలలో అబ్బాయికి పెళ్లి ఇరవై సంవత్సరాలు కూడా దాటక ముందే చేస్తుంటారు. తండ్రి కొడుకులు కలసి నడుస్తుంటే తెలియని కొత్తవారు "ఏమండీ అళగప్పగారూ ! ఈ అబ్బాయి మీ తమ్ముడా" అని ప్రశ్నించేవారు.

"కాదయ్యా ! వీడు నా కొడుకు" అంటూ అళగప్ప చెట్టి ముసిముసి నవ్వులు నవ్వేవాడు.

అప్పుడు మేయప్పన్ వయసు నలభై కూడా సరిగ్గా దాటి ఉండదు. గుండెపోటొచ్చి అళగప్పన్ శివసాన్నిధ్యం చేరాడు. అది మేయప్పన్ తిన్న మొదటి దెబ్బ. మరో పెద్ద దెబ్బ సంవత్సరం




తరువాత మేయప్పన్‌కు బలంగా తగిలింది. అంతే ! మేయప్పన్‌కు ఆర్థికంగా నడ్డి విరిగినంత పనైంది.

రెండవ ప్రపంచ యుద్ధం ముమ్మరంగా జరుగుతున్న రోజుల్లో జపాను వారు బర్మాను ఆక్రమించసాగారు. బర్మా ప్రజలు భారతీయుల్ని తరిమికొట్టడం మొదలెట్టారు. వారి తాకిడికి తట్టుకోలేని భారతీయులు బర్మాలోని తమ ఆస్తిపాస్తులను వదలుకొని బతుకు జీవుడా అంటూ భారతదేశానికి వేల సంఖ్యలో శరణార్థులుగా తిరిగి వచ్చారు. అందరితోపాటు మేయప్పన్ ఆస్తి పాస్తులనూ బర్మావారు కొల్లగొట్టారు. ప్రాణాల్ని పిడికిలితో పట్టుకుని మేయప్పన్ కట్టు గుడ్డలతో కారెక్కుడి చేరాడు.

ఇంట్లో దాచిన డబ్బుతో, నగలతో మేయప్పన్ కాలం గడుపుతున్నాడు. తింటుంటే కొండైనా తరుగు తుందంటారు. మేయప్పన్ పరిస్థితి ప్రస్తుతం అలాంటిదే. మేయప్పన్‌కు భోజనం భయం లేదు. కుటుంబం పచ్చగా ఉన్న రోజుల్లో తంజావూరు ప్రాంతంలో కొంత మాగాణి కొన్నందువల్ల తిండిగింజల కొరత లేదు. రోజులు బరువుగా గడుస్తున్నాయి.

మేయప్పన్ చెట్టికి హారతి పట్టేందుకు కూతురు, కీర్తిని పెంచేందుకు కొడుకు ఉన్నారు. కూతురు పెండ్లీడు కొచ్చింది. కన్నెపిల్ల కోరికలను తీర్చలేని దౌర్భాగ్యపు పరిస్థితిలో మేయప్పన్ చెట్టి ఇరుక్కుపోయాడు. కొడుక్కి పంచి ఇవ్వడానికి దారిద్ర్యం తప్పితే మరొక్కటి లేని స్థితిలో మేయప్పన్ ప్రస్తుతం ఉన్నాడు. కుటుంబం చింత మేయప్పన్ చెట్టి మెదడును పురుగులాగా తొలిచేస్తోంది. అసహాయ పరిస్థితిలో మేయప్పన్ చెట్టి.

చెట్టినాడుకు చెందిన ఆడపిల్లను అత్తవారింటికి పంపడం అంత సులువైన పని కాదు. వరకట్నం కాదు కాని, వరపూజకు కనీసం ఏడువేల రూపాయలు ఇవ్వాల్సి వస్తుంది. ఆడపిల్ల అత్తగారి ఖర్చులకు గాను రెండు వేల రూపాయలు జమ కట్టాలి. తాళిబొట్టుతోపాటు కనీసం ఇరవై తులాల బంగారు గొలుసు వేయాలి. బంగారం ఇరవై రూపాయలకు తగ్గకూడదు. తగ్గితే గొడవలు. అవి కాకుండా మరింత సొమ్ములు, పాత్ర సామాన్లు, వెండి సామాన్లు ఆఖరికి చీపురుతో సహా సమస్తం ఇవ్వాలి.

"ఓరి నాయనోయ్ ! ఎట్లాగురా భగవంతుడా ! !" అనుకున్నాడు బర్మా చాపపై కూర్చున్న మేయప్పన్. గట్టిగా ఒకసారి నిట్టూర్చాడు.

'నమః శివాయ'

వెండి పళ్లెరంలో వడ్డించిన అపూపాన్ని ముక్కలు చేసి ఒక టొకటిగా నమలసాగాడు. ఇష్టమైన వంటకాన్ని ఏదో అప్పు తీర్చడం కోసం తింటున్నట్టు తింటున్న భర్తను శిహప్పి వంటింటి వాకిలి లోపల్నుండే చూసింది. భర్త పరిస్థితి అర్థం చేసుకోలేనంత మొద్దు కాదు శిహప్పి. వంటింటిలో పని చేసుకొంటున్న కూతురు ఉణ్ణాములై పై భర్త దృష్టి పడి ఉంటుందని ఇట్టే పసిగట్టింది.

వయసుకు మించిన యవ్వనం పొంగుతో కూతురు శరీరం ఎదుగుదలలో దారిద్ర్యానికి చోటివ్వలేదు. కూతురు వయసు కుంటుకుంటూనే ఇరవైకి చేరింది. అంటే ఇతరులు. ఆరా తీసే వయసన్నమాట. ఇరుగుపొరుగు - "ఏమమ్మా కూతురికి ఇంకా పెండ్లి చేయలేదేం" అని ప్రశ్నల వర్షం. విని 'ఆయన మాత్రం ఏం చెయ్యగల' డనుకుంది శిహప్పి.

"ఏమండీ?" శిహప్పి భర్త ఆలోచనలను మళ్లించడానికి మృదువుగా పిలిచింది.

'ఆఁ !..'' త లెత్తి చూచాడు మేనాచెట్టి.

"మరేం.. మన మాత్తూరు అరుణాచలాన్ని ఒకసారి అడిగి చూడండి.."

"చూచాననుకో ! మాట్లాడానుకూడా ! ఆ సహాయం చేయమని ఆయనని అడగటానికి ధైర్యం చాలడం లేదు శిహప్పీ ! ఏం చెయ్యమంటావు !" గొంతు బొంగురుపోయింది.

భర్త పరిస్థితి అర్థం చేసుకున్న శిహప్పి కండ్లు చెమ్మగిల్లాయి.

ఆ మాత్తూరు అరుణాచలం వేరే ఎవరో కాదు. తాము బాగా బతికిన రోజుల్లో పద్దులు రాసే గుమాస్తాగా తమ దగ్గరే పనిచేసేవాడు. క్రమేపీ ఎదుగుతూ వచ్చాడు. మొట్టమొదట సహాయకు డయ్యాడు. మరి కొద్ది నెలల్లో ఏజెంటుగా మారాడు. ఆ తరువాత భాగస్థుడు కూడా అయ్యాడు. ఏమనుకున్నాడో, ఏమో తన వాటా పంచుకున్నాడు. ఆ డబ్బుతో మలయా చేరి ఎగుమతి వ్యాపారం మొదలెట్టాడు. రోజులు కలిసొచ్చాయి. లక్ష్మి వారి ముంగిట ఈ రోజు తాండవం చేస్తున్న దంటే ఆశ్చర్యపడవలసిన అవసరం లేదు.

ఒకప్పుడు తమ ముందు చేయిచాచి జీతం పుచ్చుకున్న అరుణాచలం ముందు చేయి చాచడానికి మేయప్పన్ జంకాడు. చేయిచావటం నామోషీ అనుకున్నాడు. అప్పయినా సరే నోరు తెరచి అడగాలి కదా ! పూలమ్మిన చోట కట్టె లమ్మగలడా? ఎప్పుడూ పైన ఉన్న చేతిని చాచాలంటే అభిమానం అడ్డు రావడం సహజమే కదా !

ఎగసిన మంటలా ఎదిగిన కూతుర్ని చూచినప్పుడు మనసు రాయి చేసుకుంటాడు మేయప్పన్. కూతురు ఉణ్ణాములై పెండ్లి ముఖ్యం కాని మానం, మర్యాద, అభిమానం, గౌరవం ముఖ్యం కాదనుకుంటాడు. అన్నింటిని మూటగట్టి అటక ఎక్కించా లనుకుంటాడు. తీరా అప్పు అడగవలసిన సమయం వచ్చినప్పుడు గొంతు తడి ఆరిపోవటం, మాట పెగలకపోవడం జరిగేది. విశ్వ ప్రయత్నం చేసినా అరుణాచలంను 'దేహి' అని అడగలేకపోయాడు.

"ఏమమ్మా శిహప్పీ, చెట్టిగారున్నారా?" గుమ్మం ముందు నిల్చుని పురోహితుడు సుబ్రహ్మణ్యం వాకబు చేశాడు. వాకబు చేశాడే కాని, జవాబుకోసం ఆగలేదు. నేరుగా పరచిన చాపపై వచ్చి కూర్చొన్నాడు. ఆవేళలో చెట్టిగారు తప్పక ఇంట్లోనే ఉంటారన్న విషయం సుబ్రహ్మణ్యం పంతులుగారికి బాగా తెలును.

"రండి పంతులు గారూ, రండి. నమఃశివాయ రండి." చేతులు కడుక్కొని పంతులు గారి ముందుకొచ్చి కూర్చొన్నాడు మేయప్పన్.

"ఏమండి చెట్టిగారూ ! కులాసానా?" మాట్లాడుతూనే రొంటిన దోపుకున్న సంచి తీసి అందులోని విభూతిని మేయప్పన్ ముందుంచాడు సుబ్రహ్మణ్యం.

"నమఃశివాయ" అంటూ భక్తి శ్రద్ధలతో విభూతి నుదుట రాసుకున్నాడు మేయప్పన్ చెట్టి.

"చెప్పండి పంతులుగారు... ఊరక రారు మహాత్ములు."

"ఏమీ లేదండి. ఏటా చేసే పని చేస్తున్నాను. వచ్చే

సోమవారం కోవ్పుడేయమ్మన్ కోవెలలో లక్షార్చన ప్రారంభ మవుతుందండి. పెద్దయ్యగారు ఉన్నప్పుడు ఖర్చులన్నీ వారే భరించేవారు. ప్రస్తితం లక్ష్మీ కటాక్షం అంతగా లేదన్న నంగతి నే నెరుగుదును. ఆ భగవంతుడు భక్తులను వరీక్షిస్తున్నాడు. ఈ నంవత్సరం ఖర్చులను మొత్తం కొట్టైయూరు శివయ్యా, మాత్తూరు అరుణాచలం భరిస్తున్నారు. అయినా అ దేదో సామెత చెప్పినట్లు నది ఎండిపోయిందని దాహం తీర్చుకోడానికి నది కెళ్లడం మానేస్తామా? నది ఎండినా చెలమలో నీళ్లుంటాయి కదా !వమొదటి అర్చన మీ పేర జరగడం ఈ ఊరి ఆనవాయితీ. ఆ ప్రకారం మొదటి చందా మీరే ఇవ్వాలి. నేను చేస్తున్న ఈ వనికి ఎవరూ అడ్డు చెప్పరు. మొదటి మొత్తం మీరే ఇవ్వాలి. డబ్బును గురించి బాధవడకండి. తృణమో, వణమో ఎంత చిన్న మొత్తం అయినా నరే మీరు నంశయించకుండా ఇవ్వండి." కాస్తంత బెదురుగానే వంతులుగారు పాఠం ఒప్పజెప్పడం మొదలెటాడు.

ఒకే ఒక్క క్షణం మేయవ్పన్ చెట్టి ఆలోచించాడు. ఒకటంటే ఒకటే క్షణం.

'శివప్పీ! ఆ గాజు అలమారాలోని అయిదు రూపాయలు తీసుకురా!" గొంతులో ఎలాంటి జీరలేదు.

మేయవ్పన్ మాట పిడుగులా శివప్పి చెవులను తాకింది. ఏ అయిదు రూపాయలను భర్త తీసుక రమ్మంటున్నడో శివప్పికి అర్థం అయింది. పరీక్ష ఫీజుకని ఎంతో జాగ్రత్తగా దాచిన అయిదు రూపాయ లవి. ఆ అయిదు రూపాయల్నీ...

ఒక్క క్షణం. శివప్పి ఒక్క క్షణం కూడా




***ఆమె: అయన్ని 'ఎవర్‌గ్రీన్ హీరో' అంటారు తెలుసా?***

***ఈమె: అవ్వమలే, అయన ఫారిన్ విగ్గు, కట్టుడు వళ్లు బెడ్‌రూములోనే కదా ఊడదీసేది!***

**నండూరి రామజోగేశ్వరరావు [విజయవాడ]**

ఆలోచించలేదు, తొణకలేదు బెణకలేదు. భర్త మాటను జవదాటే ధైర్యంగాని, ఎదురు తిరగాలన్న ఆలోచన కాని, తన అనమ్మతిని తెలియజేయాలన్న కోరిక కాని లేని, తెలియని అమాయకురాలు శివప్పి. నూటికి నూరుపాళ్లూ భారతనాటి శివప్పి.

వంటింటి గడవ లోవలున్న ఉణ్ణాములె నాన్న మాటలను విని అవాక్కయింది. తమ్ముడి ఫీజు కోనం తీసిపెట్టిన అయిదు రూపాయలు తిరిగిరాని చోటుకు వెళుతున్నాయన్న నంగతి తెలునుకొని ఆ అమ్మాయి మనను తల్లడిల్లింది.

ఆదరంగా అయిదు రూపాయ లందుకున్న వంతులు గారు లేచి నిలబడ్డాడు. "ఈ అయిదు రూపాయల్ని నేను అయిదు వందలుగా భావిస్తాను. మరి, చెట్టిగారూ, సెలవా! వూజ రోజు కబురు పెడతాను. తప్పక రావాలి. వస్తానండి." వంతులుగారు మాట్లాడుతూనే వాకిలి దాటారు.

"మంచిదండి వంతులుగారూ! నమఃశ్శివాయ." వెనక్కు తిరిగి మేయవ్పన్ భార్యను, కూతుర్ని చూశాడు. ఏం చెప్పాలో మేయవ్పన్‌కు అర్థం కాలేదు. శివప్పి కూడా అయోమయంగా నిలబడిపోయింది. ఏం అడగాలో అర్థంకాని స్థితిలో ఉండిపోయింది. భార్య భావాలను మేయవ్పన్ దూరం నుండే బాగా చదవగలిగాడు.

"నమఃశివాయ" అంటూ మేయవ్పన్ అవులించాడు. ఆ అవులింపు అర్థం శివప్పికి మాత్రం తెలును. "మనదేముంది - అంతా ఆ శివయ్యే చూనుకుంటాడన్న"దే ఆ ఆవలింపు అర్థం. కాస్సేవయిన తరువాత "శివప్పీ! ఈ రోజు తాగేందుకు చల్ల ఇవ్వలేదే" అన్నాడు.

నిద్ర మేల్కొన్నట్లు ఆదరాబాదరాగా లోని కెళ్లింది శివప్పి.

ప్రొద్దుటి ఫలహారం తరువాత గ్లానుడు చిక్కటి మజ్జిగ తాగడం మేయవ్పన్‌కు అలవాటు. అందుకే చిక్కటి మజ్జిగ శివప్పి వేరుగా తీసిపెడుతుంది. కానీ ఈ రోజు ఆలోచనలో వడి మజ్జిగ ఇవ్వడం మరచి పోయింది. భర్త అడిగిందే తడవుగా వడివడిగా మజ్జిగ తేడానికి శివప్పి లోని కెళ్లింది.

అప్పుడు -


**ఆంధ్రప్రభ**

**సచిత్ర వారపత్రిక**

**పోస్టు ద్వారా చందా వివరాలు :**

● మూడు నెలలకు -రూ. 84-80

● ఆరు నెలలకు -రూ. 161-60


● సంవత్సరానికి -రూ. 321-20

**గమనిక : ఇక నుండి చందాదారులకు కాపీలు హైదరాబాదు కార్యాలయం నుండి పంపబడతాయి. పాఠకులు చందాలు, ఉత్తరాలు ఈ క్రింది చిరునామాకు పంపవలసిందిగా కోరుతున్నాము.**

మేనేజర్,
ఆంధ్రప్రభ లిమిటెడ్,
దోమలగూడా,
హైదరాబాదు - 29




కత్తిరింపు చిత్రం




"అయ్యా" ఒక గొంతుక బయటినుండి లోనికి ప్రవేశించింది. చూడ్డానికి కొత్తవాడు లాగున్నాడు. పక్క ఊరి వాడయి ఉంటాడు.

"రావయ్యా ! కూర్చో !" అలవాటు ప్రకారం మేయప్పన్ స్వాగతం పలికాడు.

మెల్లగా అడుగులో అడుగు వేస్తూ కొత్తగా వచ్చిన వ్యక్తి లోపలి కొచ్చాడు.

"అయ్యా నమస్కారం" అంటూ ఆ వ్యక్తి చేతులు జోడించి గడప దగ్గరే వినయంగా నిలబడ్డాడు. ఆ వ్యక్తికి అలవాటు లేదు మల్లే ఉంది. అడ్డదిడ్డంగా ఎనిమిది మూరల జరీ అంచు పంచ కట్టుకున్నాడు. బనీయన్ కనిపించే టెరిలిన్ చొక్కా, భుజంపై నుండీ జారుతూ నడుముకు కట్టబడి ఉన్న పెద్దంచు అంగవస్త్రం, చెవుల్లో వజ్రాల దుద్దులు, చేతిలో రాళ్లు పొదిగిన ఉంగరం ఒకటి. మరో బంగారు ఉంగరం. వేషం స్థితి మంతుడి వేషమే.

మేయప్పన్ వచ్చిన వ్యక్తిని ఎగాదిగా చూశాడు. నుదురు గిరుకుంటూ వచ్చిన వ్యక్తిని ఆనవాలు పట్టడానికి ప్రయత్నించాడు. అయినా గుర్తు చిక్కడం లేదు.

"అయ్యా ! నేను చొవలయ్యనయ్యా ! నాయీ బ్రాహ్మణ్ణి. పెద్దయ్యగారి దగ్గర పని చేసేవాడినయ్యా !" తన పరిచయం ఇస్తూ మాట్లాడేస్తున్నాడు చొవలయ్య. [చెట్టినాడు ప్రాంతంలో నాయీ బ్రాహ్మణులను వైద్యులంటారు. ఆంధ్రదేశంలో కూడా నాయీ బ్రాహ్మణులు కొన్ని చిట్కా వైద్యాలు చేస్తుంటారు]

"పెద్దయ్యగారితోపాటు ఓడెక్కి బర్మా వెళ్లానయ్యా.వెళ్లిన తరువాత సెలూను తెరవాలన్న కోరిక కలిగిందయ్యా ! మరి పెద్దయ్యగారికి ఎలా తెలిసిందో ఏమోనయ్యా. రాతకోతలు ఏమీ లేకుండానే వెయ్యి రూపాయలిస్తూ - చొవలయ్యా ! ఇదుగో ఈ వెయ్యి రూపాయ లుంచు. దీంతో సెలూను తెరచి నాలుగు రాళ్లు సంపాదించన్నారయ్యా ! ఆ పెట్టుబడితో వర్ధిలయాలో ఒక సెలూను తెరిచానయ్యా. ఇప్పుడు ఏ డెనిమిది సెలూను లున్నాయి. పెద్దయ్య మాట చలువ వల్ల నిజంగా నాలుగు రాళ్లు సంపాదించగలిగాను. ఆ రోజు నా కిచ్చిన వెయ్యి రూపాయల భిక్ష కొన్నివేలుగా ఈ రోజు మారిందయ్యా. ఈసారి ఊరొచ్చినపుడు అయ్యగారి కుటుంబ పరిస్థితిని గురించి విన్నా. ఆనాటి ఆ బాకీ, వడ్డీతో సహా మీ ఉపకార రుణాన్ని చెర్చి అయిదు వేల రూపాయలు మీ కివ్వడానికి వచ్చానయ్యా !" కంట తడి బెడుతూ నడుముకు కట్టుకున్న బెల్టు తీసి సొమ్మును మేయప్పన్ ముందుంచాడు చొవలయ్య.

మేయప్పన్ ఆశ్చర్యంగా చొవలయ్యను చూడసాగాడు. కొంత తేరుకొని "చూడు చొవలయ్యా ! పెద్దయ్యగారు నీకు ఆ వెయ్యి రూపాయలు ఇవ్వ లేదనుకో"

"ఆనాటి ఆ పుణ్యకార్యానికి ప్రతిఫల మనుకొని ఈ డ బ్బుంచండయ్యా"

"లేదు, చొవలయ్యా తండ్రి సొత్తును పిల్లలు అనుభవిస్తా రనుకో. కాని తండ్రి పుణ్యఫలాన్ని అనుభవించే హక్కు పిల్లల కుండదు."

"అ దేం టయ్యా గారూ ! మీ రలా మాట్లాడకూడదు. ఈ డబ్బును కూడా మీ అంగడి ఖాతా అనుకొని స్వీకరించండయ్యా !"

"చూడు, చొవలయ్యా ! ఇచ్చి పుచ్చుకోవడాలు వ్యాపారంలో ఉంటాయి కాని, చేసిన పుణ్యంలో ఉండవు ! ఈ డబ్బులు పూర్తిగా నీవే చొవలయ్యా!

"కాదయ్యా. ఇ ది మీ సొమ్ము. మీ అమానతు."

"లెక్కల్లో ఒక రూపాయి రావాల్సి ఉంటే కచ్చితంగా కోర్టుకు వెళ్లి అయినా సరే వసూలు చేసే జాతి మాది. కాని ..."

"అయ్యా ! మీ కవసరం ఉంటుందనే ఈ డబ్బు నేను తెచ్చాను. నా ఆత్మసంతృప్తికోసమైనా సరే మీరు తప్పక స్వీకరించాలి." నోట్ల కట్టను మేయప్పన్ ముందుకు జరుపుతూ వినయంగా అన్నాడు చొవలయ్య.

మేయప్పన్ చెట్టి ఒక నవ్వు నవ్వాడు.

"భలే వాడివయ్యా, చొవలయ్యా ! మా తండ్రి చేసిన దానం కారణంగా భగవంతుడి వయిన నీవు ఆ తండ్రి కొడుక్కే దాన మిచ్చి ఆ పెద్దయ్యను మించిపోవా లనుకుంటున్నావు కదూ !

"శివ ! శివ ! అలా అనకండయ్యా" అంటూ ముందుకు వంగి మేయప్పన్‌కు చొవలయ్య సాష్టాంగ ప్రణామం చేశాడు.

చొవలయ్య చేసిన ఈ పని మేయప్పన్‌ను బాగా కదిలించింది. భుజాలు పట్టుకొని లేవదీస్తూ "అరెరే.. ఇ దేంటి చొవలయ్యా ! లేవయ్యా !

"చూడు, చొవలయ్యా ! ఇంతవరకు జరిగిందాన్ని మరచిపోయేందుకు మరేమయినా మాట్లాడుకుందాం ! అన్నట్టు నీ సెలూను వ్యాపారం బాగా సాగుతున్నదా? ఇక్కడి కెప్పు డొచ్చావ్? పడవ ప్రయాణం సాఫీగా సాగిందా? అన్నట్టు ఈ రోజు మధ్యాహ్నం నీవు మాతోనే భోంచేస్తున్నావు."

"లేదండయ్యగారు. చాలా ముఖ్యమైన పనుంది. పట్నానికి వెళ్లాలి." మందస్వరంతో చొవలయ్య జవాబు పలికాడు.

"సరేలే. అయితే మంచిదే. శిహప్పీ! మన చొవలయ్యకు చల్ల పట్టుకురా?"

జరిగిన దంతా చూసిన శిహప్పి అవాక్కయింది.

భర్త మాటలతో ఈ లోకంలో కొచ్చింది.

భర్త ఇంతవరకు రోజూ తాగే చిక్కటి మజ్జిగ ఇంకా తాగలేదు. మిగిలిన లోటాడు మజ్జిగ కూడా చొవలయ్య కివ్వాలనుకున్నప్పుడు శిహప్పి మనస్సు చివ్వుమంది.


ఆలస్యాన్ని గమనించిన మేయప్పన్ ఈసారి కర్కశంగా "శిహప్పీ" అన్నాడు.

ఇన్ని రోజులుగా కాపురం చేస్తున్న శిహప్పికి ఆ పిలుపులోని కర్కశత్వం వెనుక దాగి ఉన్న భావం అర్థం అయింది. 'నీ వెందుకు జంకుతున్నావో నాకు బోధ పడింది. మొట్టమొదట నేను చెప్పినట్లు చేయి. మజ్జిగ తెచ్చివ్వు.' ఆ పిలుపు వెనుక దాగున్న అసలు భావం ఇదే.

లోపలి నుండి గ్లాసుడు మజ్జిగ తెచ్చి శిహప్పి భర్త మేయప్పన్‌కు అందజేసింది.

రెండు చేతు లెత్తి వినయంగా నమస్కారం చేసి భక్తిశ్రద్ధ లుట్టి పడేటట్టు కాస్తంత వొంగి మజ్జిగ తాగుతున్న చొవలయ్య వైపు సంతోషంగా చూస్తున్నాడు పెద్దమనిషి మేయప్పన్ చెట్టి.

○




"ఏమోయ్ ! చిన్నప్పుడు తెగ కోతలు కోసేవాడివి. ఇప్పు డేం చేస్తున్నావేంటి" అడిగాడు ఓ మాష్టారు.

"మా ఊరి ఎమ్మెల్యేగా ఈ మధ్యే ఎన్నికయ్యానండి !" వినయంగా చెప్పా డా మాజీ విద్యార్థి.

బొమ్మెన శ్రీనివాసరావు [హైదరాబాదు]